



ESTD : 1999


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి వరంగల్ జిల్లా

శనివారం, ఏప్రిల్ 11 - 2026

# పాపం పండింది...!



- భార్య, ఇద్దరు కుమార్తెల హత్యకేసులో భర్త అరెస్ట్
- ఆయనతో పాటు మరో 9 మంది..
- స్విమ్మింగ్ పూల్‌లో ముంచి ముగ్గురి మర్డర్
- ప్రేమ కోసం పిశాచంగా
- మరో పెళ్లి కోసమే దారుణం
- టెక్నాలజీతో కేసు ఛేదించిన పోలీసులు
- పరారీలో మరో ఇద్దరు నిందితులు

2లో

యోగాతో..

## శరీరం,మనస్సు సమతుల్యత..



- కలెక్టర్ సత్యశారద

- ఖిలావరంగల్‌లో ఘనంగా హెూమియోపతి ; ఆయుష్ దినోత్సవం

అంగన్‌వాడీ టీచర్లకు ..

## స్మార్ట్‌ఫోన్ల పంపిణీ..

- మెరుగైన సేవల కోసం మొబైల్స్ పంపిణీ

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

3లో



# పాపం పండింది

**భార్య, ఇద్దరు కుమార్తెల హత్యకేసులో భర్త అరెస్ట్**

**ఆయనతో పాటు మరో 9 మంది..**

**స్విమ్మింగ్ పూల్‌లో ముంచి ముగ్గురి మర్డర్**

**ప్రేమ కోసం పిశాచంగా**

**మరో పెళ్లి కోసమే దారుణం**

**టెక్నాలజీతో కేసు ఛేదించిన పోలీసులు**

**పరారీలో మరో ఇద్దరు నిందితులు**





**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లాలో సంచలనం సృష్టించిన భార్య, ఇద్దరు పిల్లల హత్య కేసును పోలీసులు ఛేదించారు. భర్తే నిందితుడు అని తేల్చారు. ప్రధాన నిందితుడు అజారుద్దీన్‌తోపాటు అతని కుటుంబ సభ్యులు, వైద్యులు, నర్సులు కలిపి మొత్తం 9 మందిని అరెస్టు చేశారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. పోలీసుల వివరాల ప్రకారం... ఆడ పిల్లలను జన్మనిస్తుందనే అపనమ్మకం, అలాగే మరో యువతిని పెళ్లి చేసుకోవాలనే కోరికతో కట్టుకున్న భర్త తన భార్యతోపాటు ఇద్దరు చిన్నారులను హత్య చేసిన ఘటన ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఐనవోలు మండలం పున్నేలు గ్రామానికి చెందిన ఎండీ అజారుద్దీన్ తన భార్య ఫరహాత్‌ను 2016లో ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి హుమేరా, ఆయేషా అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే కుమారుడు పుట్టాలని కుటుంబ సభ్యులు ఒత్తిడి చేయడంతోపాటు, ఫరహాత్ గర్భం దాల్చిన ప్రతిసారి ఆడ శిశువే పుడుతుందని అనుమానంతో బలవంతంగా రెండుసార్లు గర్భస్రావం చేయించారు. ఇదే సమయంలో నిందితుడు ఓ మైనర్ బాలికపై ప్రేమ పెంచుకుని, ఆమెను వివాహం చేసుకోవాలనుకున్నాడు.

### అడ్డు తొలగించాలనుకొని..

కానీ ఇప్పటికే భార్య, పిల్లలు ఉన్నందున ఆ బాలిక నిరాకరించడంతో, వారిని అడ్డంకిగా భావించి హత్య చేయాలని కుట్ర పన్నాడు. ఈనెల 1వ తేదీ రాత్రి ఐస్‌క్రీమ్ తినిపిస్తానని చెప్పి భార్య, పిల్లలను తన స్విమ్మింగ్ పూల్ వద్దకు తీసుకెళ్లాడు. ముందుగానే సీసీ కెమెరాలు, విద్యుత్ నిలిపివేసి, ముగ్గురిని బలవంతంగా నీటిలోకి నెట్టి హత్య చేశాడు. అనంతరం ఇది ప్రమాదవశాత్తు జరిగిన మరణమని నమ్మించే ప్రయత్నం చేశాడు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో విచారణ చేపట్టి అసలు విషయాన్ని బయటపెట్టారు. ఈకేసులో ప్రధాన నిందితుడు అజారుద్దీన్‌తోపాటు అతని కుటుంబ సభ్యులు, వైద్యులు, నర్సులు కలిపి మొత్తం 9 మందిని అరెస్టు చేశారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఈ కేసును ఛేదించిన పోలీస్ బృందాన్ని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# యోగాతో శరీరం, మనసు, ఆత్మ సమతుల్యత

## ఖిలా వరంగల్‌లో ఘనంగా హోమియోపతి ఆయుష్ దినోత్సవం

## వరంగల్‌కలెక్టర్ సత్య శారద



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర) :** యోగ సాధన ద్వారా శరీరం, మనసు, ఆత్మ సమతుల్యత సాధించవచ్చని కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు. జీవన శైలి సంబంధిత వ్యాధులను యోగతో నియంత్రించవచ్చని సూచించారు. ప్రజాపాలన ప్రగతి 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆరోగ్య థీమ్ కార్యక్రమంలో శుక్రవారం ఖిలా వరంగల్‌లో ప్రపంచ హోమియోపతి దినోత్సవం, ఆయుష్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఉదయం స్వయంభూ దేవాలయం వద్ద నిర్వహించిన యోగ ప్రదర్శనలో కలెక్టర్ స్వయంగా యోగాసనాలు చేశారు. యోగతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ శామ్యూల్ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఖిలా వరంగల్ ముదిరాజ్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆయుష్ హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ శిబిరంలో ఆయుష్ వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సాంబశివరావు, జిల్లా ఇన్‌చార్జ్ ఎం. రాజు, డీపీఎం రాజు, నేచురోపతి మెడికల్ ఆఫీసర్ డా. అమృత వల్లి, ఆయుష్ వైద్యులు డా. రాజేందర్, డా. రాము, డా. శ్రీలత, అధికారులు, ప్రజాప్రతినిధులు, నర్సులు, ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**సంగెం ఏప్రిల్ 10 విజన్ ఆంధ్ర :** మండలంలోని కుంటపల్లి గ్రామంలో శుక్రవారం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను ఎస్సై వంశీకృష్ణ కానిస్టేబుల్ వీరన్న నవీన్ కలిసి పట్టుకున్నారు. కాశి కుంట కు చెందిన సంతోష్ అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అక్రమ మట్టి లేదా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# ఐపీఎల్ బెట్టింగ్ రాకెట్ గుట్టురట్టు

## టాస్క్ ఫోర్స్ దాడుల్లో 12 మంది అరెస్ట్



**వరంగల్ / హనుమకొండ ఏప్రిల్10(విజన్ ఆంధ్ర) :**ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లపై ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. బెట్టింగ్ నిర్వహణతో పాటు పాల్గొన్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. హన్మకొండ గోపాలపూర్ వెంకటేశ్వర కాలనికి చెందిన గట్ల రాజేష్ ఐపీఎల్ మ్యాచ్‌లపై క్రిక్666.లైవ్ ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అతనితో పాటు బెట్టింగ్‌లో పాల్గొన్న మరో 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ.1,06,000 నగదు, 12 స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని, స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి చర్యల కోసం కేయూసీ పోలీసులకు అప్పగించారు. అరెస్టైన వారిలో గర్నపల్లి అరవింద్, చిట్ల రాజేష్, దేవర వినయ్, జెట్టబోయిన కుమార్, ముప్పరపు రాజేంద్ర ప్రసాద్, వంగా శివ కుమార్, గంగుల అనిల్, బషబోయిన శ్రీకాంత్, ఎర్రా విఘ్నేష్, బూరు మధుకర్, పినిగిల్ల రవీందర్ ఉన్నారు. ఈ దాడిని ఏసీపీ ఎ. మధుసూదన్, ఇన్‌స్పెక్టర్ సర్లా రాజు, ఆర్ఎస్ఐ ఓ. భాను ప్రకాశ్, టాస్క్ ఫోర్స్ బృందం సమన్వయంతో నిర్వహించారు.

# అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ

**భావి పౌరుల భవిష్యత్తులో అంగన్వాడిలదే ప్రధాన భూమిక**
**మెరుగైన సేవల కోసం మొబైల్ ఫోన్ల పంపిణీ**
**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**వరంగల్ / గీసుగొండ ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర) :** భావిపౌరుల భవిష్యత్తును నిర్మించడంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మండలంలోని కొనయిమాకుల రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో సంగెం, గీసుగొండ మండలాల అంగన్వాడీ టీచర్లకు జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్యలో అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు.

ఆధునిక సాంకేతికతను వినియోగించి సేవలను మరింత మెరుగుపరచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం స్మార్ట్ ఫోన్లను అందజేస్తోందని చెప్పారు. ఈ ఫోన్ల ద్వారా పిల్లల వివరాలు, గర్భిణీ స్త్రీల సమాచారం, పోషకాహార కార్యక్రమాల పర్యవేక్షణ సులభంగా జరుగుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ సిబ్బంది ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థంగా చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్



సంధ్యారాణి, డిఆర్ఓ విజయ లక్ష్మి, డిడబ్ల్యుఓ రాజమణి, తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్, ఎంపీడీఓ కృష్ణవేణి, జిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# 19న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

**సంగెం ఏప్రిల్ 10 విజన్ ఆంధ్ర :** మండలంలోని గవిచర్ల పీఎం శ్రీ మోడల్ స్కూల్ లో 2026, 27 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో 100 సీట్లకు, 7 నుండి 10వ తరగతి లో గల కాళీ సీట్ల భక్తి కోసం ఈ నెల 19 ఆదివారం నా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రసన్న లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని పరీక్షలకు హాజరుకావాలని తెలిపారు. 6వ తరగతి పరీక్ష ఉదయం 10 నుండి 12 గంటల వరకు, 7వ తరగతి నుండి 10వ తరగతి వారికి మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.




# పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**22 మంది లబ్ధిదారులకు రూ. 16 లక్షల విలువైన చెక్కుల పంపిణీ**

**ప్రజా సంక్షేమమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయం**

**ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య**



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్10(విజన్ ఆంధ్ర) :** రాష్ట్రంలోని పేద ప్రజల ఆరోగ్యం మరియు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య పేర్కొన్నారు. శుక్రవారం వరంగల్ నగరంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. మొత్తం 22 మంది బాధితులకు రూ. 16 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ?ఈ సందర్భంగా బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని ఆర్థికంగా భారమైన పేదల దరఖాస్తులను స్వయంగా ముఖ్యమంత్రి కార్యాలయానికి సిఫారసు చేసి, నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్నా రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అహర్నిశలు పేదల అభ్యున్నతికి కృషి చేస్తోందని, ఇది పేదల ప్రభుత్వం అని కొనియాడారు. అనారోగ్య కారణాలతో ఆర్థిక సహాయం కోరుకునే వారు నేరుగా తనను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయూబ్, పీసీసీ సభ్యులు నల్లగొండ రమేష్, నగర మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న-మురళి గౌడ్, సీనియర్ నాయకులు రాజనాల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# అనంత లక్ష్మీ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల పీపుల్స్ కమ్యూనిటీ మెడియేషన్ ఆధ్వర్యంలో మహా ఆరోగ్య శిబిరం




**వరంగల్, ఏప్రిల్ 10 విజన్ ఆంధ్ర :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం సందర్భంగా అనంత లక్ష్మీ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల, పీపుల్స్ కమ్యూనిటీ మెడియేషన్ సెంటర్ ఆధ్వర్యంలో మహా ఆరోగ్య శిబిరాన్ని శుక్రవారం శంభునిపేట పోతన లైబ్రరీలో నిర్వహించారు. ఈ మేరకు అనంత లక్ష్మీ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. అనసూయ పర్యవేక్షణలో, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పుల్లూరి కళ్యాణ్ సమన్వయంతో నిర్వహించగా వైద్యులు శ్రీదేవి, కవిత, మధు, హిరణ్మయి, శ్వేత పాల్గొన్నారు. ఈ ఆరోగ్య శిబిరానికి జీడబ్ల్యూఎంసీ కార్పొరేటర్ పోషాల పద్మ , కార్పొరేటర్ గుండు చందన , మాజీ కార్పొరేటర్ కేడల పద్మ , స్థానిక కాంగ్రెస్ నాయకురాలు మంథిని సునీత , కళాశాల ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డా. బాల్నే సాంబమూర్తి , ధర్మపురి రాజా గోవిందు, మండల పర్షరాములు, రావుల బాలరాజు , వడ్నాల నరేందర్ పి. పెద్దయ్య, కె. సాంబయ్య గారు, డి. దయాకర్ హాజరయ్యారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందికి పైగా రోగులు సేవలను వినియోగించుకున్నారు.



## సామాజిక అంశాలపై పోలీస్ కలబృందం అవగాహన



**సంగెం ఏప్రిల్ 10 విజన్ ఆంధ్ర :** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశానుసారం శుక్రవారం రాత్రి 7 గంటల నుండి తొమ్మిది గంటల వరకు పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంటపల్లి గ్రామంలో ఎస్సై వంశి కృష్ణ, సర్పంచ్ పెంతల సువర్ణ ఆధ్వర్యంలో శుక్రవారం చదువు, రోడ్డు ప్రమాదాలు బాల్య వివాహాలు, సిసి కెమెరాలు గుట్కా గంజాయి డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. గంజాయి డ్రగ్స్ గుట్కా మత్తు పదార్థాల బారిన పడవద్దని గంజాయి అమ్మిన సేవించిన 8712584473 నెంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. మూఢనమ్మకాలపై మేజిక్ షో, తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని తదితర అంశాలపై పాటలు, సైబర్ క్రైమ్స్, బెట్టింగ్ యాప్స్ వంటి ద్వారా ప్రదర్శిస్తూ 19 30 సైబర్ హెల్ప్ లైన్ నంబర్ ఉపయోగం, సామాజిక అంశములపై ప్రజలకు వివరించినట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు కానిస్టేబుల్స్, కళ బృందం సభ్యులు,. హెడ్ కానిస్టేబుల్స్ విలియం, వెంకటేశ్వర్లు, హోంగార్డ్స్ శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అన్నారం దర్గాలో అక్రమాలపై ఫిర్యాదు



**వరంగల్ /పర్వతగిరి ఏప్రిల్10(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ దర్గాలో అక్రమ వసూళ్లు, ఆదాయం దుర్వినియోగం జరుగుతున్నట్లు అన్నారం పెద్ద తండా కు చెందిన భూక్య విజెందర్ నాయక్( కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ) వక్ఫ్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేశారు. సంవత్సరానికి సుమారు రూ.3 కోట్ల ఆదాయం వస్తున్నప్పటికీ, ఖాతాల్లో మాత్రం రూ.20--30 లక్షలు మాత్రమే జమ అవుతున్నట్లు వారు ఆరోపించారు. దర్గా సేవలను సిబ్బందే సబ్-కాంట్రాక్టులుగా తీసుకుని ఆదాయానికి నష్టం కలిగిస్తున్నారని, కొంతమంది విధులకు హాజరుకాకుండానే జీతాలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, గత కాలానికి సంబంధించిన ఆడిట్ నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

# సెల్ టవర్ బ్యాటరీల దొంగల ముఠా అరెస్ట్

**పోలీసుల అదుపులో ఐదుగురు అంతఃరాష్ట్ర నేరగాళ్లు**

**144 సెల్ టవర్ బ్యాటరీలు, రూ.2.60 లక్షల నగదు స్వాధీనం**

**మహారాష్ట్రలో విక్రయించి జల్సాలు : సీపీ సన్‌ప్రీత్ సింగ్**



**వరంగల్ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్10(విజన్ ఆంధ్ర):** అంతర్ రాష్ట్ర స్థాయిలో సెల్ టవర్ బ్యాటరీల చోరీలకు పాల్పడుతున్న ముఠాను పట్టుకున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. పలు జిల్లాల్లో చోరీలకు పాల్పడిన ముఠాలో ఐదుగురిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని హసన్‌పర్తి పోలీసులు ప్రత్యేక దర్యాప్తుతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నల్గొండ జిల్లాకు చెందిన కొంపల్లి గణేష్, బొంగరాల సుధాకర్, తన్నీరు శివాజీ, బీమనబోయిన నరసింహ, గడగోజు సురేష్‌లను అరెస్టు చేశారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. నిందితుల వద్ద నుంచి రూ.1.98 లక్షల విలువైన 144 సెల్ టవర్ బ్యాటరీలు, రూ.2.60 లక్షల నగదు, రెండు ట్రాలీలు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

### మహారాష్ట్రలో విక్రయించి జల్సాలు

ప్రధాన నిందితుడు గణేష్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సుధాకర్, శివాజీకి సెల్ టవర్, జనరేటర్ పనులపై అవగాహన ఉంది. ఈ పరిజ్ఞానంతో ముఠాగా ఏర్పడి చోరీలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. చోరీ చేసిన బ్యాటరీలను మహారాష్ట్రలోని గడ్చిరోలి ప్రాంతంలో విక్రయించి డబ్బుతో జల్సాలు చేసేవారు. చెరువుల్లో చేపల చోరీలకు పాల్పడే వారితో కలిసి చోరీలకు అనుకూల ప్రాంతాలను గుర్తించేవారు. ఈ ముఠా వరంగల్ కమిషనరేట్‌తో పాటు యాదాద్రి, నల్గొండ, సూర్యపేట జిల్లాల్లో 13 చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు. అనంతసాగర్ ప్రాంతంలో జరిగిన చోరీ కేసు దర్యాప్తులో భాగంగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితులను గుర్తించారు. దేవన్నపేట అవుటర్ రింగ్ రోడ్ టోల్ గేట్ వద్ద ఐదుగురిని అరెస్టు చేశారు. డీసీపీ దారా కవిత ఆధ్వర్యంలో కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఇన్స్‌పెక్టర్ చేరాలు, ఎస్ ఐలు దేవేందర్, సుజిత్ రెడ్డి, కానిస్టేబుళ్లు క్రాంతి కుమార్, బావు సింగ్, వెంకట స్వామి, భరత్ తదితరులు పాల్గొన్నారు. వారి పనితీరును కమిషనర్ అభినందించారు.

# గంట రవి జన్మదినోత్సవం అభివృద్ధి పనులకు శ్రీకారం



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10(విజన్ ఆంధ్ర):** పుట్టినరోజు వేడుకలు పెళ్లిరోజు వేడుకలలో ఖర్చులు మాని సేవా దృక్పథంతో ముందుకు వెళ్లాలనీ బిజెపి జిల్లా అధ్యక్షుడుగంట రవికుమార్ వినూత్న సేవా కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం సత్యం గ్రూప్స్ ఫౌండర్, వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంట రవికుమార్ 45వ జన్మదినోత్సవం వినూత్నంగా నిర్వహించి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. సాధారణంగా పుట్టినరోజుల సందర్భంగా ఫ్లెక్సీలు, కేక్ కటింగ్‌లు, క్రాకర్స్ వంటి వ్యర్థ ఖర్చులకు దూరంగా ఉంటూ, శివనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.పాఠశాలలో విద్యార్థులకు సరైన మూత్రశాలల సౌకర్యం లేకపోవడాన్ని గుర్తించిన ఆయన, కొత్తగా మూత్రశాలల నిర్మాణాన్ని ప్రారంభించారు. పాఠశాల భవనంలో ఫ్లోరింగ్ పనులను కూడా చేపట్టి, విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ,పుట్టినరోజులు, పెళ్లి వార్షికోత్సవాల పేరుతో లక్షల రూపాయలు ఖర్చు చేయడం వల్ల సమాజానికి ఉపయోగం ఉండదు. అదే డబ్బుతో చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తే సమాజానికి మేలు జరుగుతుంది అని అన్నారు. ఆయన చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మంది ప్రజాప్రతినిధులకు స్ఫూర్తిగా నిలవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నరేందర్ స్వామి , ఉపాధ్యాయులుగంట రవికుమార్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు ఎస్సై సతీష్ సస్పెన్షన్

**అవినీతి ఆరోపణలే కారణం**

**విధుల్లో అలసత్వం, బాధ్యత రహిత్యంతో వేటు**

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్10(విజన్ ఆంధ్ర):** వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో అవినీతి అక్రమాలకు పాల్పడే పోలీస్ అధికారులపై పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ క్రమశిక్షణ చర్యలు చేపడుతున్నారు.పోలీస్ ప్రతిష్టకు భంగం కలిగించే వారిని ఏ మాత్రం ఉపేక్షించబోమని కొత్వాల్ సందేశం పంపిస్తున్నారు. పోలీసులుగా బాధ్యతాయుతంగా పని చేయక పోతే సస్పెషన్ వేటు తప్పదని తన చర్యలతో చాటి చెబుతున్నారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో ఎసైగా విధులు నిర్వహిస్తున్న సతీష్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రీత్ సింగ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.



అవినీతి ఆరోపణలతో పాటు పలు కేసుల్లో అలసత్వం వహించినట్లుగా అధికారుల విచారణలో నిర్ధారణ కావడంతో ఎసైని సస్పెండ్ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇసుక అక్రమ రవాణా విషయాల్లో మితిమీరిన జోక్యం చేసుకున్నట్టు సదరు ఎసై సతీష్ పై ఆరోపణలు వచ్చాయి. అలాగే ఠాణాకు వచ్చే బాధితుల పట్ల సానుకూల వైఖరిని అవలంబించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా సమ్మక్క సారాలమ్మ అగ్రామ్ పహాడ్ జాతర సమయంలో అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యేల మధ్య జరిగిన పంచాయితీ కారణంగా ఇదే ఠాణాలో పని చేసే ఎసైపై కూడా సస్పెన్షన్ వేటు పడింది.

